విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 23, నవంబర్ 2023

మండల స్థాయిలోనే జగనన్నకు చెబుదాం అర్జీలను పరిష్కరించాలి..

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ ఎం.గౌతమి 70 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణి సుస్మిత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో వచ్చిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూ వారి జీవితాలలో వెలుగు నింపడమే లక్ష్యంగా మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయి అధికారులు అందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లోనూ ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అర్జీలను ఆలస్యం లేకుండా ఆయాశాఖల అధికారులు త్వరితగతిన నాణ్యత కలిగిన పరిష్కారం చూపించాలని, ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, డిఎస్ఓ శోభారాణి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, డిఈఓ నాగరాజ్, ఆర్ఐఓ వెంకటరమణ నాయక పాల్గొన్నారు.

జిందాల్‌సా ఫ్యాక్టరీ పరిశీలన

బొమ్మనహాల్ మండలంలోని హరే సముద్రం గ్రామం వద్దనున్న జిందాల్ సా లిమిటెడ్ ఫ్యాక్టరీని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పరిశీలించారు. బుధవారం జిందాల్ సా లిమిటెడ్ ఫ్యాక్టరీలోని పవర్ ప్లాంట్, బ్లాస్ట్ పర్నస్, డిటి ప్లాంట్, తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాణి సుస్మిత, తహసీల్దార్ శ్రీనివాసులు, జిందాల్ సా లిమిటెడ్ ఫ్యాక్టరీ ప్రెసిడెంట్ మరియు యూనిట్ హెడ్ సౌమ్య జ్యోతిసర్మన్, డిఐ హెడ్ సుబ్రమణ్యం, హెచ్ఆర్ లు రాజ్ కుమార్ మెహతా, శుభాని పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే బ్రిడ్జి కూలింది...

విశాలాంధ్ర-కనేకల్: కనేకల్ మండల పరిధిలోని హెచ్ ఎల్ సి కెనాల్ మీద ఉన్న బ్రిడ్జి కుప్పకూలిపోవడానికి సంభందిత అధికారుల నిర్లక్షమే కారణమని సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియతో మాట్లాడారు.గత నెల 28 న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్,సహాయ కార్యదర్శి నారాయణస్వామి ఇతర నాయకులు హెచ్ఎల్సి కాలువను పరిశీలించి వెంటనే కాలువ మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు గుర్తు చేశారు.అయితే ఇప్పటి వరకు కాలువ నిర్మాణం చేపట్టక పోవడంతో వంతెన కుప్పకూలిపోయిందని ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఫెన్సింగ్‌లో 'నవనీత్'కు వెండి పతకం

అనంతపురం, విశాలాంధ్ర : రాష్ట్ర స్థాయి 17 సంవత్సరాలలోపు విద్యార్థులకు అంతర్ జిల్లాల ఫెన్సింగ్(కత్తి సాము) పోటీలు నంద్యాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో అనంతపురానికి చెందిన పతకమూరు నవనీత్ హెరాహా హెరీగా పోరాడి వెండి పతకం సాధించారు. నవనీత్ అనంతపురం సెయింట్ యాన్స్ పాఠశాలలో 9 వతరగతి చదువు తున్నాడు. పతకం సాధించిన నవనీత్ ను పాఠశాల హెడ్ మాస్టర్ సిస్టర్ అనిలా, ఉపాధ్యాయులు అభినందించారు. ప్రార్థనా సభలో విద్యార్థులకు నవనీత్ విజయాన్ని వివరించారు..

ప్రజల మనసు గెలిచిన నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి...

ఎస్కేయూలో వైఎస్ విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర- జెఎన్‌టియుఏ: ప్రజల్లో మనసులను గెలిచిన నాయకుడు వైయస్ రాజశేఖరరెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్ పేర్కొన్నారు. బుధవారం ఎస్కేయూలో నూతన వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే, ఎంపీ, ఉపకులపతి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైయస్ విద్య, వికాస, పరిశోదాత్మక, సామాజిక న్యాయం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఫీజు రియంబర్స్మెంట్తో విద్యార్థుల జీవితాల్లో వెలుగులను నింపారన్నారు. వీసి మాట్లాడుతూ.. బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి నేను ఒకే విధానాన్ని అనుసరిస్తూ ఉన్నానని.. త్వరలో నా పదవీకాలం ముగియనున్న తరుణంలో వైయస్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపించడం సభకు కాదన్నారు. ఉద్యోగుల క్రమశిక్షణ విధానంలోనూ, పరిపాలన, పరిశోదాత్మక అధ్యాయనం, విశ్వవిద్యాలయ ప్రగతికి కృషి చేసినట్లు తెలిపారు.

విద్యార్థి సంఘాలు తీవ్ర నిరసన..

వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎస్కేయూలో విగ్రహ ఏర్పాటును ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణయ్య, కార్యదర్శి కుల్లాయి స్వామి, ఏబీవీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో రాజకీయ నాయకుల విగ్రహాల ఏర్పాటుతో కొత్త సాంప్రదా యాన్ని వీసి రామకృష్ణారెడ్డి రూపకల్పన చేపట్టడం దారుణమన్నారు. అడుగంటిపోతున్న విశ్వవిద్యా లయాల ప్రగతికి కృషి చేయవలసిన వీసి రాజకీయ నేతల మన్నులను పొందుతూ ఉన్నారన్నారు. ఎస్కేయూలో ఒకప్పుడు కలకలలాడుతూ విద్యార్థులు నూతన ఉత్తేజాన్ని నింపుతూ ఉండేది నేడు తరగతి గదులు ఖాళీగా కనిపిస్తూ ఉన్నాయి.. ఎందుకు కారణం వైకాపా ప్రభుత్వం, ఉపకులపతి వీసీ రామకృష్ణారెడ్డి చేసిన ప్రగతి తేట తెల్లం అవుతుందని ఆరోపించారు.

విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీ పరిధిలోని చిన్మయ నగర్ లో ఎరికల ఆదిలక్ష్మి(40)అనే మహిళ బుధవారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. ఎస్సై అంజనేయులు తెలిపిన వివరాలు... ఆదిలక్ష్మి భర్త 10 ఏళ్ల క్రితం ఆమెను వదిలేసి వెళ్లిపోయాడు. అప్పటికే వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆదిలక్ష్మి చిన్మయ నగర్‌కు చెందిన ఎరుకల నాగరాజుతో గత ఐదేళ్ల నుంచి సహజీవనం చేస్తోంది. వారిద్దరూ కలిసి బెంగళూరుకు వెళ్లి బిక్షాటన చేసేవారు. ఆదిలక్ష్మి వారానికి ఒకసారి చిన్మయనగర్‌లో ఉన్న తన ఇద్దరు కుమారుల వద్దకు వచ్చిపోతుండేది. బుధవారం తమ కుమారుని ఇంటికి ఎదురుగా ఉన్న ఇంటి వద్ద కుళాయిలో నీరు వస్తుండగా అక్కడి నుంచి ఇంటిలోకి పైపువేసి మోటారు ఆన్‌చేసి పైపును మోటారుకు అమర్చే సమయంలో విద్యుత్ షాక్ తగిలింది. స్థానికులు చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. మృతు రాలి కుమారుడు సాకే సూరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పెన్న అహకోబిలంలో నాద నీరాజనం-

అన్నమయ్య సంకీర్తనలు

విశాలాంధ్ర-ఉరవకొండ: పెన్నహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ధర్మప్రచార వారోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నాలుగవ రోజు బుధవారం నాద నీరాజనం- అన్నమయ్య సంకీర్తనలు శ్రవనానందకరంగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ విజయ్‌కుమార్, మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు మేరకు ఈ ధర్మ ప్రచారాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు ద్వారాకనాథ్, మయూరం బాలాజీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్మార్గపు పాలనకు మిగిలింది

నాలుగు నెలలే..

- ప్రజలకు ఇప్పుడైనా మంచి చేయండి
- మాజీ మంత్రి పరిటాల సునీత..

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: రాష్ట్రంలో దుర్మార్గపు పాలనకు మిగిలింది ఇక నాలుగు నెలలేనని, ప్రజాలకు ఇప్పుడైనా మంచి చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం పాపంపేట, ఓ.వి.ఆర్ కాలనీల పరిధిలో 3వ రోజు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఇన్చార్జి సాకే పవన్ కుమార్, శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ టీడీపీ, జనసేన సంయుక్త మ్యానిఫెస్టో కరపత్రాల్ని ప్రజలకు అందజేస్తూ పథకాల గురించి వివరించారు. తాము చెప్పిన ప్రతి ఒ?క్క హామీని నెరవేస్తామని పరిటాల సునీత అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా చెప్పేదొకటి చేసేదొకటి ఉండదన్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో పై ప్రజలతో పాటు ఇతర పార్టీ నాయకులు కూడా ఆకర్షితు లవుతున్నారన్నారు. వచ్చెనెల నుంచి చంద్రబాబు రంగంలోకి దిగుతారని.. అప్పుడు పార్టీకి మరింత బలం వస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్న ఉద్దేశ్యంతో ప్రజలు ఉన్నారన్నారు. కనీసం ఉన్న ఈనాలుగు నెలలైనా ప్రజలకు మంచి చేయాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అతని సోదరుల దౌర్జన్యాలకు గురైన ప్రతి ఒక్కరికీ తాము అండగా ఉంటామన్నారు.

నేమకల్లు ఆంజనేయ స్వామికి కలెక్టర్ గౌతమి పూజలు

విశాలాంధ్ర- బొమ్మనహాల్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామిని కలెక్టర్ ఎం.గౌతమి దర్శించుకున్నారు. బుధవారం ఆంజనేయ స్వామి వారి సన్నిధికి చేరుకున్న కలెక్టర్‌కు ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు తీర్థప్రసా దాలు, శ్రీ అంజనేయ స్వామి స్వామివారి చిత్రపటాన్ని కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ గోవర్ధన్, పీఆర్ ఏఈ ధనుంజయ్, సర్పంచ్ పరమేశ్వర ఎంపీటీసీ చిక్కన్న, మండల వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

విద్యాదీవెన పథకాలకు జాయింట్ అకౌంట్ ఉత్తర్వులు రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రకాష్..

విశాలాంధ్ర -శింగనమల: విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు తల్లి ఖాతాతో పాటు విద్యార్థికి కూడా ఉమ్మడిగా బ్యాంక్ అకౌంట్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ శింగనమల మండల కమిటీ డిమాండ్ చేసింది, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేయా లని డిమాండ్ చేశారు విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు ప్రారంభం నుండి తల్లి ఖాతాలో నిధులు జమ చేస్తున్నారని, ఇప్పుడు కొత్తగా విద్యార్థిని కూడా చేర్చి జాయింట్ అకౌంట్ చేయడం వలన కొత్తగా వచ్చే ప్రయోజనం ఏమటని ప్రశ్నించారు. విద్యార్థులు తల్లులు తమ పనులను సైతంవదులు కొని బ్యాంకుల వద్ద పడి గాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, జాయింట్ అకౌంట్ కూడా కొన్ని బ్యాంకులు జీరో అకౌంట్‌తో కాకుండా వెయ్యి రూపాయలు తీసుకొని అకౌంట్ చేస్తున్నా రని ప్రస్తుత కరువు పరిస్థితుల్లో తల్లిదండ్రులు చదివించలేని స్తోమతలో ఉంటే నిబంధనల పేరిట డబ్బులు దండుకుంటు న్నారన్నారు, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తక్కువ సమయంలో జాయింట్ అకౌంట్ నిబంధన తీసు కొచ్చి విద్య దీవెన నిధులను నిబంధనల పేరిట మట్టు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని మండి పడ్డారు.ఇప్పటికే ప్రభుత్వం విద్యాదీవెన పథకంలో నాలుగు దఫాలలో చివరి దఫా గత రెండు సంవత్స రాల నుండి అమలు చేయలే దన్నారు. వసతి దీవెన 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి 10 వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. దీని వలన రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 1600 కోట్ల రూ. మిగల్చుకుందన్నారు, ఇవన్నీ చూస్తుంటే కొత్తగా పెట్టిన నిభంధన కూడా పథకాల్లో కోతలు విధించేందుకేనని స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ అకౌంట్ నిభందనను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న 1600 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మదన్ మోహన్, మురళి, నాగమోహన్, తరుణ్ కుమార్, నవీన్ కుమార్, వర్ధన్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

విశాలాంధ్ర- ఉరవకొండ: రాష్ట్రంలో రాజకీయాలకు కులమతాలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తున్నదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగుతోందని ఇది ఒక్క జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమైందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల కష్టాలన్నీ తీరేలా మంచి పరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌ను మరోసారి గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రమావత్ దేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, మండల అధ్యక్షుడు సోమసేకర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ సుధీర్ రెడ్డి, స్థానిక నాయకులు దాసరి గోవిందు, బోయ గోవిందు, చైతన్య, సంజప్ప,లింగరాజు, రంగనాథ యాదవ్,శివ, కిష్టప్ప, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు..

జిల్లా వైద్యఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి సుజాత

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ఆర్ఎంపీలు నిబంధనలు ఉల్లంఘించి రోగులకు పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారి సుజాత హెచ్చరికలు జారీ చేశారు. ఆమె బుధవారం డి. హిరేహాల్ మండల కేంద్రంలోని పీ హెచ్ సి వైద్యులు శ్రవణ్ కుమార్, నజమీన్ లతో కలిసి ఆర్ఎంపి వైద్యుల నిర్వహణ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆర్ఎంపీలు రోగులకు ప్రథమ చికిత్సకు సంబంధించిన పారాసిటమల్ లాంటి మందులు పంపిణీ చేసి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని పంపాలని అనారోగ్యంతో మీ వద్దకు వచ్చిన చిన్నారులకు వైద్యం చేయకూడదని ఆమె ఆదేశాలు జారీ చేశారు. వివిధ అనారోగ్య కారణాలతో వైద్యం కోసం ఆర్ఎంపీల వద్దకు వచ్చే రోగులకు సూచనలిచి సమీపంలోని ప్రత్యేక వైద్య నిపుణులకు వద్దకు పంపాలని అలా కాకుండా మీరే వైద్య పరీక్షలు నిర్వహిస్తే అటన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ క్రమంలోనే మండల కేంద్రంలోని మెడికల్ షాపులను తనిఖీ చేసి విక్రయిస్తున్న మందులను పరిశీలించి షాపుల యజమానులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి గ్రామాలు, పీహెచ్సీ పరిధిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి ప్రసవాలు, తల్లి-బిడ్డ సంరక్షణ తదితర అంశాలపై చర్చించారు. కర్ణాటక సరిహద్దును ఉన్నందున డి. హిరేహాళ్ మండల పరిధిలో బాల్యవివాహాలు అధికంగా జరుగుతాయని అలాంటి సమయంలో సమాచారం తెలుసుకుని వైద్య సిబ్బంది అప్రమత్తమై బాల్యవివాహాలను అరికట్టేందుకు చర్యలు తీసి చేపట్టాలని ఆమె సిబ్బందికి సూచించారు. వైద్యం కోసం వచ్చిన రోగుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని పరీక్షలు నిర్వహించి వారి రోగానికి తగిన మందులు మాత్రలు అందించాలని ఆరోగ్య కార్యకర్తలు, ఎమ్మెల్యే హెచ్ పీలను ఆదేశించారు. పి ఎస్ సి లోని ఓపి విభాగం, లేబర్ విభాగం, రక్త తదితర పరీక్షల విభాగం, మందుల పంపిణీ విభాగంలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈవో రాజశేఖర్, సూపర్వైజర్ శాంతకుమారి, ఆరోగ్య కార్యకర్తలు, ఎమ్మెల్ హెచ్‌పిలు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వే నిర్వహించాలి..

విశాలాంధ్ర-ఉరవకొండ: కులగణన సర్వేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్ కుష్బూ కొఠారి, ఉరవకొండ తాహసిల్దార్ శ్రీధర్ మూర్తి అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం సచివాలయ సిబ్బందికి, గ్రామ కార్యదర్శిలు, వాలంటీర్లకు వీఆర్ఓలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సూచనలు మేరకు వారి నుంచి వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఏవిధంగా చేయాలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఈఓఆర్డి చంద్రమౌళి వాలంటీర్లు సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులు రుణాలను.. సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఉదేహాళ్ ప్రాథమిక సహకార పరపతి సంఘంలో రైతులు అన్ని విధాల లోన్లు వ్యవసాయ రుణాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని కనేకల్ ఏ డి సీసీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సుందర్ రాజారావు, సూపర్వైజర్ సంజీవరెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని ఉద్దేహాళ్ వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్‌గర్, కెసిసి అకౌంట్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ రైతులు బ్యాంకు ఖాతా చేయించుకోవాలన్నారు. పీఎం వివిఐ, పిఎం జెజెవై సంబంధించిన ఇన్సూరెన్స్ రైతులు చేయించుకోవాలన్నారు. వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతులకు అందించే వివిధ రకాల రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహకార పరపతి సంఘాన్ని లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, సీఈఓ హనుమంతు, సిబ్బంది మస్వామి, శివ స్వామి పాల్గొన్నారు.

హెచ్చెల్సీపై అంతులేని నిర్లక్ష్యం..

- కాలవ విమర్శ...

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: తుంగభద్ర ఎగువ కాలువ నిర్వహణలో వైసిపి ప్రభుత్వం అడుగడుగునా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. బుధవారం ఆయన బొమ్మణహాల్ మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడారు. హెచ్చెల్సీ కాలువ ఆధునీకరణ పనులను పూర్తిగా ఆపేసి, కొత్త టెండర్లను పిలవకుండా కాలయాపన చేస్తోందని ఆయన మండపడ్డారు. నిన్నటి రోజున చిక్కణ్ణేశ్వర చెరువు వద్ద కనేకల్లు-గంగలాపురం వంతెన నిలువునా కూలిపోయిందన్నారు. గతంలో ఉద్దేహాల్ - మల్లికేతి, దరాహెూన్నూరు వంతెనలు పడిపోయాయన్నారు. హెచ్చెల్సీ కాలువపై మొత్తం 51యుటిలు, వంతెనలు ఉన్నాయన్నారు. ఇందులో 21 వంతెనలు ప్రమాదకర స్థితికి చేరాయన్నారు. కూలడానికి సిద్ధంగా ఉన్న వంతెనలను పునర్నిర్మించాలని అధికారులు పదే, పదే ప్రతిపాదనలు పంపినా, ప్రభుత్వాన్ని హెచ్చరించినా ఫలితం లేకపోయిందన్నారు. రూ 20 కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదించినా, ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. మంగళవారం కనేకల్లు గంగలాపురం వంతెన కూలిపోతే ఎమ్మెల్యే "కాపు" యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం మానేసి, తనపై నిందలు వేయడాన్ని కాలవ తీవ్రంగా తప్పు బట్టారు. నాలుగున్నర ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉండి ఏం చేస్తున్నాడు ఎమ్మెల్యే కాపుకు రైతుల దుస్థితి ఏ మాత్రం పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రచ్చుమర్రి ఇసుక రిచ్ నుండి కాపు ఆధ్వర్యంలో పెద్ద పెద్ద టిప్పర్లు అక్రమంగా వంతెనపై తిప్పడం వల్లే వంతెన నిలువునా కూలిపోయిందన్నారు. ఒక టీఎంసీ నీటిని నేనే తెచ్చానని ప్రచారం చేసుకుంటున్నా కాపు సిగ్గుపడాలన్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి కాలనీలో పది రోజులుగా కొళాయిలకు నీరు రాక ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు నిన్నటి దినం(మంగళవారం) కాలనీవాసులు పంచాయితీ అధికారి ఎర్రిస్వామికి విషయం తెలియజేయగా వెంటనే స్పందించి ఈవో మాట్లాడుతూ ఆంజనేయస్వామి కాలనీకి చైతన్య హిల్స్ వద్ద వున్న మోటార్ ద్వారా నీటిని పంపు చేస్తున్నాం కానీ వారం రోజుల క్రితం దొంగలు నీళ్ల బోరు కేబుల్ వైర్ దొంగలించడం వల్ల నీటి సమస్య వచ్చిందని, అనంతపురం నుండి కేబుల్ వైర్ కూడా తెప్పించి అక్కడ పనులు అన్ని పూర్తి చేశామని చెప్పారు. విద్యుత్తు స్తంభం మూడ్రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో విరిగి పడిపోయిందని, సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 23, నవంబర్ 2023

సత్యసాయి విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-పుట్టపర్తి : భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముకు సత్యసాయి విమానాశ్రయంలో బుధవారం మధ్యాహ్నం ఘన స్వాగతం లభించింది. ఒడిశాలోని జహర్సుగూడ విమానాశ్రయం నుంచి బయలుదేరిన రాష్ట్రపతి మధ్యాహ్నం 2. 47 ని లకు సత్య సాయి విమానాశ్రయానికి చేరుకున్నారు . ఈ సందర్భంగా గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర మహిళా, శిశు , దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ఉషా శ్రీ చరణ్ , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ ఐఏఎస్, అడిషనల్ డిజిపి లా అండ్ ఆర్డర్ విజయవాడ డా. శంఖబ్రత బగ్చి, కర్నల్ యస్. రమేష్ గ్రూప్ కమాండర్ ఎన్.సిసి గ్రూప్ కర్నూల్, పుట్టపర్తి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ ఎస్పీ మాధవరెడ్డి, హిందూ పురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, పుట్ట పర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు షేక్ మొహమ్మద్ ఇక్బాల్, ఎస్.మంగమ్మ, భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, మదక శిర ఎమ్మెల్యే డా.ఎం.తిప్పేస్వామి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుల పతి, ఆంధ్ర ప్రదేశ్ బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తది తరులు రాష్ట్రపతికి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్‌లో ఎంపికైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాస్కెట్బాల్ అండర్ 14 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి క్రీడల్లో కార్తీక్ నాయక్ రవితేజలు ఎంపికైనట్లు హెచ్‌ఎం శైలజ, ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా అంగళ్ల జరిగినటువంటి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బాస్కెట్బాల్ అండర్ 14 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి క్రీడల్లో అనంతపురం జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. కార్తీక్ నాయక్ రవితేజ తమ ప్రతిభతో జిల్లా జట్టులో ద్వితీయ స్థానంలో నిలవడంలో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం హెచ్‌ఎం శైలజ తో పాటు ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర, హిందీ టీచర్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు రఫీ, తులసి, హేమలత, శ్రీనివాసులు, లలితమ్మ, ప్రసాద్ బాబు, రామకృష్ణారెడ్డి, రామాంజనేయులు, బోధ నేతల బృందం తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

అన్నదానం పరబ్రహ్మ స్వరూపం

విశాలాంధ్ర-ధర్మవరం: అన్నదానం పరబ్రహ్మస్వరూపమని గురుస్వామి బిజెపి కుమార్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ పట్టణంలోని చెరువు కట్ట దగ్గర గల శ్రీ అయ్యప్ప స్వామి భజన మందిరంలో మాల వేసుకున్న స్వాములకు ఈనెల 22వ తేదీ నుండి ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటి గంట నుండి 2.30 నిముషాల వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి రోజైన బుధవారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాల ధారణ భక్తాదులకు అన్నదానం చేశారు. మాల ధారులకు శ్రీ అయ్యప్ప స్వామి భజన మందిరంలో ఉదయం ఆరు గంటల నుండి 9 గంటల వరకు మాత్రమే టోకన్నుల ఇవ్వనున్నట్లున చెప్పారు.

డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 8వ వార్డు సచివాలయం వద్ద " పల్లెకు పోదాం" అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వం డిబిటి/నాన్ డిబిటీ ద్వారా సంక్షేమ పథకాలకు(రూ. .38.47 కోట్లు)అందజేసే డిస్ప్లే బోర్డును మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరాం రెడ్డి, షేక్ శంషాద్ బేగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి పనులను నేడు వైసీపీ ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి బాటకు పూర్తి కృషి చేయడం ఆనందదాయకమని తెలుపుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కే తా లోకేష్, మానపల్లి సాయికుమార్, వార్డు ఇంచార్జి చాంద్ బాషా, నీలూరి ప్రకాష్, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారుల ఎంపిక..

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రస్థాయిలో 2023, నవంబర్ 24 నుండి నవంబర్ 26వ తేదీ వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం పట్టణంలో జరిగే అండర్ 17 ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్ బాల్ జట్టుకు ధర్మవరం పట్టణానికి చెందిన.. బాలికల విభాగంలో కిరణ్మయి, సల్మా,నీక్షి ,బాలుర విభాగంలో విజయ్, లక్ష్మీనారాయణ ఎంపికైనట్లు బుధవారం ధర్మాంభ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్టోబర్ 21వ తేదీ తేదీన అనంతపురంలోని ఆర్ట్స్ కాలేజ్ క్రీడా మైదానం జరిగిన సెలక్షన్స్‌లో వీరు మంచి ప్రతిభ చూపి, జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. ధర్మాంభ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి, సెక్రెటరీ వాయూల్పాడు హిదయతుల్లా, కోచ్ సంజయ్, అసోసియేషన్ సభ్యులు, ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో బాగా రాణించి, ధర్మవరం పట్టణానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

జాతీయస్థాయిలో చిగిచెర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని నందినికి మెడల్

విశాలాంధ్ర-ధర్మవరం: జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో మండల పరిధిలోని చిగిచెర్ల ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న నందిని మెడల్ సాధించిందని హెచ్‌ఎం తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నందిని నవంబర్ 15నుండి 19వరకు జమ్ములో జరిగిన అండర్ 14 జూడో జాతీయ పాఠశాల క్రీడలలో మైనస్ 27 విభాగంలో రజిత పథకం గెలిచింది అని, ఈ పోటీలు నాకౌట్ పద్ధతిలో జరిగిందన్నారు. ఇందులో భాగంగా మొదటి పోటీ లో పోటీగా ఉత్తరాఖండ్ క్రీడాకారుని ఓడించి, రెండో పోటీ లోకి అడుగు పెట్టి, మరి రెండో పోటీలో వెస్ట్ బెంగాల్‌కు చెందిన క్రీడాకారిని ఓడించడం ద్వారా క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టిందని తెలిపారు. క్వార్టర్ఫైనల్‌లో పంజాబ్ క్రీడాకారుని మట్టి కల్పించడం ద్వారా సెమీఫైనల్ లోకి అడుగుపెట్టి, సెమీ ఫైనల్లో తమిళనాడు క్రీడాకారిని ఓడించడం ద్వారా ఫైనల్లోకి రావడం జరిగిందన్నారు. ఫైనల్‌లో కర్ణాటకకు చెందిన క్రీడాకారునితో పోరాడి ఓడింది దన్నారు. తద్వారా సిల్వర్ మెడల్ని కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ జూడో అండర్ 14 బాలబాలికల అని విభాగంలో జాతీయస్థాయిలో సిల్వర్ మెడల్ ని చిగిచెర్ల పాఠశాల విద్యార్థిని సాధించి ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్టలని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసింది. మెడల్ సంపాదించినటువంటి నందిని చిగిచెర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, గ్రామస్తులు, సీనియర్ క్రీడాకారులు, ఉపాధ్యాయ బృందం పాఠశాల కమిటీ చైర్మన్ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

సొసైటీ సభ్యులు శిక్షణ పొందాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులందరూ కూడా తప్పనిసరిగా శిక్షణ పొందాలని హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్, ఐఏఎస్ కమిషనర్, ఆప్కో మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎం. నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు పుట్టపర్తి నుండి ధర్మవరానికి చేరుకొని చేనేత జౌళి శాఖ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం రాజేంద్రనగర్ లోని శ్రీ లక్ష్మీదేవి సిల్క్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ వారితో సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి మగ్గాలను కూడా వారు పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. తదుపరి ఎంఎం నాయక్ మాట్లాడుతూ సొసైటీలో నూతన ఉత్పత్తులను పెంచాలని, అదేవిధంగా శిక్షణతో కూడినటువంటి ఉత్పత్తులు, మంచి గుర్తింపు, మంచి నాణ్యత వస్తాయని తెలిపారు. ఎగ్జిబిషన్లో విరివిరిగా పాల్గొనాలని, ప్రతి చేనేత కార్మికునికి ముద్ర లోన్ ఇప్పించే విధంగా చర్యలు కూడా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ఏడి. రమేష్, డివో. రమణారెడ్డి, అనంతపురం ఏడి. అప్పాజీ, సహాయ అభివృద్ధి అధికారులు ఈశ్వరయ్య, విద్యానంద్, సీననాయక్ ,రాజేశ్వరి, పవన్ కుమార్ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మార్కెట్ యార్డ్‌కు వైస్ చైర్మన్‌గా శెట్టిపల్లి గ్రామానికి చెందిన నల్లపరెడ్డి గారి అమర్నాథ్ రెడ్డి ఉరఫ్ మధుసూదన రెడ్డిని నియమిస్తు న్నట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి వైస్ చైర్మన్‌గా గొల్లపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ రెడ్డి ఇటీవల రాజీనామా చేయడంతో నూతన వైస్ చైర్మన్ నియామకం జరిగింది.

సత్య సాయిబాబా సేవలు స్ఫూర్తిదాయకం

-మాజీ మంత్రి పల్లెరఘునాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : శ్రీ భగవాన్ సత్య సాయి బాబా అందించిన సేవ స్ఫూర్తి అందరికీ ఆదర్శమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎనిమిది వందల మంది ఆటో ట్యాక్సీ డ్రైవర్లకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయిబాబా 98వ జన్మదిన వేడుకల్లో భాగంగా దుస్తులు పంపిణీ చేశామన్నారు.ప్రపంచ మానవాళికి తన సేవాస్ఫూర్తితో సత్య సాయి బాబా ఎన్నో సేవలు అందించారన్నారు. మహానుభావుడు చూపిన బాటలోనే అందరం నడుచుకోవాలన్నారు. సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు కులమత భేదాలు విడి ప్రతి ఒక్కరూ పండులాగా జరుపుకోవాలన్నారు. నేను విద్యాసంస్థలు స్థాపించి ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తూ స్వామి బాటలో నడుచుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి, టిడిపి నాయకులు గంగాధర్ నాయుడు, అంబులెన్స్ రమేష్,దయ్యాల ఉమాపతి, శామీర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం.. ఎమ్మెల్సీ ఇక్బాల్

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: వైసిపి అధిష్ఠానం నిర్ణయించిన అభ్యర్థి ఎవరైనా విజయం కోసం పనిచేస్తామన్నారు ఆ పార్టీ ఎమ్మెల్సీ ఇక్బాల్,మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ జాతీయ రహదారి లో పుట్టపర్తి కి వెళ్తుండగా మార్గ మధ్యలో కర్ణాటక సరిహద్దులోని టోల్గేట్ వద్ద బుధవారం ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ కు చిలమత్తూర్ మండల వైసీపీ నాయకులు శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి, నాగరాజు యాదవ్, బలిజపల్లి రాజారెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానమేరకు క్రమశిక్షణ బద్ధముగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆయన తెలియజేశారు, అధిష్టానం ఇంచార్జ్ ఎవరి పేరు చెబితే వారికి పార్టీ తరపున సహకరించాలని సూచించారు,

మాన్యం భూములను ఆక్రమిస్తే అడ్డుకుంటాం..

▶ తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలి..

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి గ్రామ సమీపన. సర్వే నెంబర్ 14 14 నందు బసవేశ్వర స్వామి. దేవాలయానికి సంబంధించి. నాలుగు ఎకరాల. భూమిని. ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని అలా జరిగితే అడ్డుకుంటామని బసవేశ్వర స్వామి కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం జెసిబిలతో చదివిన చేసిన స్థలాన్ని పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ. 1928లో. బసవేశ్వర స్వామి మఠానికి. చెందినట్లుగా భూమి రికార్డులు ఉన్నాయని, ఎవరూ గుర్తించకపోవడంతో 20 సంవత్సరాలనుండి కంపచెట్ల మొలిచి. ఉండగా ముదిగుబ్బ నుంచి కోడూరు వరకు. 342 జాతీయ రహదారి రావడంతో ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో భూమిని స్వాహా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దేవదాయ భూములు ఆక్రమించడం సమంజసం కాదని దేవదాయ భూములు గుడికి చెందేలా. అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. కమిటీ సభ్యులు,గ్రామస్థులు సంజీవ రాయుడు, పెద్దరాజు సుబ్రహ్మణ్యం. నాగ భూషణం, కాయగూరల చంద్ర. ఈశ్వరప్ప. సతీష్ కుమార్, చంద్ర,గోపాల్. గుర్రప్ప. సిపిఎం మండల కార్యదర్శి బాల అంజి. వెంకట రాముడు పాల్గొన్నారు.

ఐక్యమత్యంతో పనిచేస్తే సమస్యలు పరిష్కారం

జాతీయ చేనేత సంఘ అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్



విశాలాంధ్ర-ధర్మవరం: ఐక్యమత్యంతో అందరూ పనిచేస్తే సమస్యలు పూర్తి దశలో పరిష్కారం అవుతాయని జాతీయ చేనేత సంఘం అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని పీఆర్టీ వీధిలో గల సెమీ నారాయణ స్వామి దేవాలయంలో అన్ని కులాల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పూర్వీకుల నుండి చేనేత పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందిందని, నాడు దేశ విదేశాలలో చేనేత కార్మికులు నేసిన చీరలు కు మంచి గుర్తింపుతో పాటు కీర్తి ప్రతిష్టలు లభించడం ఎంతో శుభదాయకమన్నారు. నేడు చేనేత పరిశ్రమలో అన్ని కులాల వారు ఉంటూ చేనేతను అభివృద్ధి బాటలో నడుపుతుండడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కొన్ని నెలల కిందట ధర్మవరం పట్టు వ్యాపారస్తులపై దాడి చేయడం హేయమైన చర్య అని, భవిష్యత్తులో ఇలాంటివి జరగ కుండా ఉండేందుకు అందరూ ఐక్యమత్యంతో ఉండాలన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో ఉన్న చేనేత పరిశ్రమలను వ్యాపారులను, కార్మికులను అనుబంధ సంస్థలను కాపాడుకునేం దుకే ఈనెల 25వ తేదీన ధర్మవరంలోని శనినారాయణ స్వామి దేవాలయంలో రాష్ట్రస్థాయి చేనేత కులాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అందరినీ సంఘటితం చేయడం, ఆర్థిక అభివృద్ధిని సాధించడం రాజకీయాలలో ప్రత్యేక మైన చోటును సంపాదించే దిశలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తు న్నామని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, వ్యాపార, రాజకీయపరంగా ఎలా ఎదగాలి? ఏ విధంగా అనే అంశంపై అనుసరించాలన్సిన వ్యూహరచనలు కూడా చర్చిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర చేనేత అధ్యక్షులు శివరాం ప్రసాద్, ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, రాష్ట్ర చేనేత సంఘం సంయుక్త కార్యదర్శి కోడి పల్లి రాజా, స్థానిక నాయకులు గిర్రాజు రవి, పళ్లెం వేణుగోపాల్, జయశ్రీ, వివిధ కులాల చేనేత కార్మిక సంఘం నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ముదిగుబ్బలో బాబు షూరిటీ - భవిష్యత్తు

విశాలాంధ్ర, ముదిగుబ్బ : ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బ పట్టణం 14వ 16వార్డ్ బీ సీ కాలనీ నందు తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గారంటీ కార్యక్రమం నిర్వహించారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి బడుగు, బలహీన వర్గ ప్రజలకు ముఖ్యంగా బీ సీ వర్గాలకు అందించిన సంక్షేమ పథకాలు, మినీ మేనిఫెస్టోలోని బీ సీ రక్షణ చట్టం గురించి వివరించారు. ప్రస్తుత ఈ వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌లను నిర్వీర్యం చేసి బీసీ వర్గాలకు అందాల్సిన పథకాలను రద్దు చేసిన విషయాన్ని వివరించారు. చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని, మినీ మేనిఫెస్టోలోని సూపర్ - సిక్స్ పథకాలైన మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటి ఇంటికీ మంచి నీటి కుళాయి,బీ సి రక్షణ చట్టం ,పేదవారి ఆదాయాన్ని రెట్టింపు చేయడం తదితరాలను ఇంటింటికీ వెళ్లి కర పత్రాల ద్వారా వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, యూనిట్ ఇంచార్జ్ గోనుగుంట్ల రామాంజినేయులు, బూత్ ఇంచార్జ్‌లు నందశేఖర్ నాయుడు,వేలూరి జయచంద్ర, క్రిష్టప్ప పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు అలుపనపల్లి విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-రొళ్ల: చిత్తూరు జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్‌లో భాగంగా బాలుర అండర్-14 ఖో-ఖో క్రీడా పోటీలో అలుపనపల్లి జెడ్పీ పాఠ శాల విద్యార్థి ఎం.జగన్ బాబు క్రీడా పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు.



విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 23, నవంబర్ 2023

బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ...

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బపట్టణం 14వ మరియు 16వార్డ్ బీ సీ కాలనీ నందు తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ-భవిష్యత్తు గారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి బడుగు, బలహీన వర్గ ప్రజలకు ముఖ్యంగా బీ సీ వర్గాలకు తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, మినీ మేనిఫెస్టో లోని బీ సీ రక్షణ చట్టం గురించి వివరించి, మరియు ఈ వైసీపీ ప్రభుత్వం బీ సీ కార్పొరేషన్ లను ఎలా నిర్వీర్యం చేసి బీసీ వర్గాలకు అందవలసిన పథకాలను రద్దు విషయాన్నీ తెలియచేయడం జరిగింది.చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఈ రాష్ట్రములో జరిగిన అభివృద్ధి గురించి వివరించి, మినీ మేనిఫెస్టో లోని సూపర్ - సిక్స్ పథకాలైన మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటి ఇంటికీ మంచి నీటి కుళాయి,బీ సి రక్షణ చట్టం ,పేదవారి ఆదాయాన్ని రెట్టింపు చేయడం గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా వివరిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్,యూనిట్ ఇంచార్జ్ గోనుగుంట్ల రామాంజి నేయులు, బూత్ ఇంచార్జ్ లు నందశేఖర్ నాయుడు,వేలూరి జయచంద్ర, క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-ఓడీసీ రూరల్: మండల పరిధిలోని, కొండకమర్ల పంచాయతీ నాయనా కోట తండా లో ఉపాధి పనులను బుదవారం ఎంపీడీవో వరలక్ష్మి పరిశీలించారు. పనులు నాణ్యత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలన్నారు. ప్రతి పంచాయతీకి 500 మందికి తగ్గకుండా ఉపాధి హామీ, పనులను కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కూలీలకు ఏమైనా సమస్యలు, ఉన్నాయా అని ఎంపీడీవో అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కింద, ఇల్లు నిర్మాణాలకు 90 రోజులపాటు మస్టర్ వేసి లబ్దిదారులకు రూ.24,430లు, ఉపాధి హామీ కింద చెల్లిస్తామన్నారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంగాను రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించాలని సాంకేతిక సహాయకులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ సోమశేఖర్‌రెడ్డి , సాంకేతి సహాయకులు రాజారెడ్డి, చంద్రారెడ్డి, ఏపీ డి అసిస్టెంట్ ప్రతాపరెడ్డి, క్షేత్ర సహాయకులు శంకరనాయక్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - అగళి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్,టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది గీత మాట్లాడుతూ హెచ్ఐవి అంటు వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. హెచ్ఐవి సోకిన వ్యాధిగ్రస్తులకు ఆర్ డి టి సంస్థ పర్యవేక్షణ చేస్తుందన్నారు. హెచ్ఐవి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి ఎలా రక్షించవచ్చు అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరదరాజులు, ఎం ఎల్ హెచ్ పి శిరీష, ఏఎన్ఎం కవిత, ఫోర్డ్ సిబ్బంది జయమ్మ, నాగమణి, గీత, గంగమ్మ, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

సంజీవపురంలో కంది పంట ప్రయోగాలు

విశాలాంధ్ర-బత్తలపల్లి : బత్తలపల్లి మండలం సంజీవపురంలో కంది పంట ప్రయోగాన్ని అధికారులు నిర్వహించారు. బుధవారం మండల సహాయ గణాంక అధికారి డా. కేఎల్ఎస్ శర్మ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన లోకేష్ నాయుడు పొలంలో ప్రయోగాలను నిర్వహించారు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం, వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద సాగుచేసిన పంటలను ప్రయోగాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని తదితరులు ఉన్నారు.

త్వరలో రఘువీరారెడ్డి అన్ని గ్రామాల్లో పర్యటన

మాజీ ఎమ్మెల్యే సుధాకర్

విశాలాంధ్ర-గుడిబండ: అమరాపురం మండలంలోని బసవనపల్లి ఆలదపల్లి పంచాయతీలలోని హనుమంతనపల్లి గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గురుమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజా ఆశీస్సుల కోసం కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పాల్గొని హనుమంతనపల్లి, బుల్లెపల్లి, బసవనపల్లి, కడతదపల్లి, కరిదాసనహట్టి, ఉప్పర్లపల్లి, ఆరోనపల్లి, ఆరవనపల్లితాండ, కణకణపల్లి, ఆలదపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రజా ఆశీస్సులు కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం సాధ్యమని ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు సిసి రోడ్లు విద్యుత్ సౌకర్యం తాగునీటి సౌకర్యం ఫ్లోరైడ్ రహితమైన తగునీటి కోసం శ్రీరామిరెడ్డి పథకాన్ని ఏర్పాటు చేసి ఎస్సీ ఎస్టీలకు స్పెషల్ ఐవైఏ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని కన్నతల్లి లాంటి పార్టీకి ఓటు వేసి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటామని ప్రజలు భరోసా కల్పించారు, ఈ సందర్భంగా మడకశిర మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి త్వరలోనే అన్ని గ్రామాలు పర్యటిస్తారని ఆయన సలహో సూచనలతో ఈరోజు నియోజకవర్గంలో అన్ని గ్రామాలు సందర్శిస్తున్నానని 2024 వ సంవత్సరములో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రఘువీరారెడ్డి నన్ను పోటీ చేయమని చెబుతున్నారని ఇదే విషయంపై మీ అందరి దగ్గర ఆశీస్సులు కోసం కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని. మన ప్రాంతానికి కావలసిన అన్ని నదుపాయాలు మనందరి ప్రియతమ నేత డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి త్వరలోనే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాహుల్ గాంధీ ప్రధాని అయిన వెంటనే మన ప్రాంతానికి అత్యధికంగా నిధులు తెచ్చి మన మడకశిర ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గురుమూర్తి, మాజీ సర్పంచులు నిద్రగట్ట శ్రీనివాస్,హనుమంతరాయప్ప నరసిం హప్ప, మాజీ ఎంపీటీసీ రంగారెడ్డి, వేమరాజు, దేవరాజు, హేమావతి నాగరాజు, బసవరాజు, బంగారప్ప చిత్తయ్య చిదానంద,రంగస్వామి, భాస్కర్, ఈరన్న, నగేష్ నాయక్, చంద్రశేఖర్, రాజప్ప, కరికెర రంగనాథ్,భీమరాజు, , నాగరాజు, రామలింగప్ప,నాగభూషణ్, మడకశిర కార్తీక్, తదితర కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సిరి ధాన్యాలు ఆరోగ్య రక్షణ కవచాలు

విశాలాంధ్ర- జెఎన్టియుఏ: సిరి ధాన్యాలు ఆరోగ్య రక్షణ కవచం వంటివని నిపుణుడు ఖాదర్ వలీ, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎం.అనంత రాముడు పేర్కొన్నారు. బుధవారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సిరిధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సిరిధాన్య వినియోగం మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, మలబద్ధకం, పైల్స్, గ్యాంగ్రీన్, ట్రైగ్లిజరైడ్స్, తక్కువ స్పెర్మ్ కౌంట్, చర్మ వ్యాధులు, మూత్రపిండాలు మరియు థైరాయిడ్ రుగ్మతల నివారణ చేపడుతుందన్నారు.బియ్యం, గోధుమలు, పాలు, మాంసాహారం, అకాల ఆహారపు అలవాట్లు, జన్యుమార్పిడి పంటలు, రసాయనిక ఎరువులు, సింథటిక్ పురుగుమందులు, కలుపు సంహారకాలు , పర్యావరణం కాలుష్యం ఏర్పడుతూ మానవాళికి తీవ్ర రుగ్మతులకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎం .రమేష్ నాయుడు, ఆచార్య గంగిరెడ్డి, కళాశాల స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా" సురేంద్ర నాయుడు, రామాంజనేయులు, జాతీయ సేవ పథకం అధికారి ఖలీల్ బాషా, నవీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంపీ రామ్మోహన్ నాయుడుకు ఘన స్వాగతం పలకాలి ..

విశాలాంధ్ర-తాడిమర్రి: మండల పరిధిలోని నిడిగిల్లు గ్రామపంచాయతీలో 23 11 2023 తారీఖున పరిటాల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటా చెట్టు నాటే కార్యక్రమానికి రానున్న ఎంపి రామ్మోహన్ నాయుడుకు ఘన స్వాగతం పలకాలని తాడిమర్రి మండల తెలుగుదేశం మండల కన్వీనర్ కూచి రాము రాము పిలుపునిచ్చారు. ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల శ్రీరాములు తాడిమర్రి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా చెట్లను పెంచండి ప్రశాంతంగా ఉండండి అనే నినాదంతో గత కొన్ని రోజులుగా ప్రతి ఇంటికి మొక్కను పంచే కార్యక్రమం చేపట్టి ప్రజల మన్నలను పొందిన శ్రీరామ్ మండల వ్యాప్తంగా చెట్ల పంపిణీ కార్యక్రమం పూర్తి అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ఎంపీ రామ్మోహన్ నాయుడు మాజీ మంత్రి పరిటాల సునీత మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు బి కే పార్థసారథి వైకుంఠ ప్రభాకర్ చౌదరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అతిరథ మహారథ నాయకులు కదిలి వస్తున్న శుభ సందర్భంగా బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లిగ్రామం సమీపము నుంచి దాదాపుగా 1000 బైకులు ర్యాలీతో ఘన స్వాగతం పలికి ఈ మహోన్నతమైన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధిలో అగ్ర స్థానంలో గేమ్ డిజైన్

విశాలాంధ్ర -బుక్కరాయసముద్రం: ఉపాధి రంగంలో అగ్ర స్థానం లో గేమ్ డిజైన్ కోర్సు ఉందని నిపుణుడు గౌసిపిరా పేర్కొన్నారు. బుధవారం ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గేమ్ డిజైన్‌పై స్కిల్ ఓరియెంటెడ్ కోర్సు ఏపీఎస్ఎస్డి ఆధ్వర్యంలో శిక్షణ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో వస్తున్న ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మెరుగైన ఉన్నత వికాసానికి బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ పి. పద్మావతి, ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గుండెపోటుతో టీడీపీ సీనియర్ నాయకుడు మృతి..

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : బొమ్మనహాల్‌కు చెందిన కురుబ ధనంజయ (54) టిడిపి సీనియర్ నాయకుడు గుండెపోటుతో బుధ వారం వేకువజామున మరణించారు. స్పృహ తప్పి ఉండడంతో కుటుం బ సభ్యులు వెంటనే బళ్లారి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మర ణించాడని వైద్యులు నిర్ధారిం సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ధనంజయ పార్టీ కోసం బాగా పనిచేశారని, ఆయన లేనిలోటు బాధాకరం అన్నారు. టీడీపీ మం డల కన్వీనర్ బలరాంరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్త పల్లి మల్లికార్జున, తిమ్మరాజు, అప్పారావు, పయ్యావుల అనిల్, తెలుగురైతు నియోజకవర్గం అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, నవీన్, మజ్జిగ నాగరాజు,సంగప్ప సైకిల్ షాపు హనుమంత నివాళులు అర్పించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-కదిరి: ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన వార్డన్ శంకరన్ కుటుంబాన్ని జిల్లా వెల్ఫేర్ అధికారిణి నిర్మలా జ్యోతి, ఏ బి సి డబ్ల్యు ఓ బాలాజీ పరామర్శించారు.శంకరన్ విధి నిర్వహణలో నిక్కసిగా పనిచేస్తూ తోటి ఉద్యోగులతో కలిసి మెలిసి పని చేసేవారంటూ ఆయన సేవలను కొనియాడారు. ప్రభుత్వం తరుపున వారి కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. మృతుడు శంకరన్ కు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

సంక్షేమం పథకాలు కొనసాగలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి

ఉరవకొండ ఎంపీపీ నరసింహులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఓ స్వర్ణయుగమని, మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఉరవకొండ ఎంపీపీ నరసింహులు అన్నారు. బుధవారం ఉరవకొండ మండలం వెలిగొండ గ్రామంలో సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ వీరాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన, ఖర్చు చేసిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు నేడు దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు జగన్ పథకాలను అమలుకు ఉత్సాహం చూపుతున్నాయని తెలిపారు. గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో వైస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ఏయే సచివాలయం పరిధిలో ఎంత మందికి ఏ మేరకు లబ్ధి చేకూర్చామో తెలియజేసే విధంగా బోర్డులు ఏర్పాటు చేసి చూపుతున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారా చేకూర్చిన మేలు, చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. జగనన్న ఇచ్చిన హామీలు ఏవిధంగా అమలు చేసి చూపించారో ప్రజలకు తెలిపారు. ఒక్క సచివాలయం పరిధిలోనే ప్రజలకు దాదాపు రూ.14.22 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని చెప్పారు అనంతరం రాష్ట్రానికి జగనే ఎందుకు అవసరమో తెలిపే బుక్లెట్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తేజనాథ్, పార్టీ మండల కన్వీనర్ సుంకన్న,మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, పట్టణ కన్వీనర్ ఏసి ఎర్రిస్వామి, మండల సమన్వయ కన్వీనర్ ఓబన్న, స్థానిక నాయకులు నాగప్ప, పార్టీ నాయకులు ధనంజయ, అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..

విశాలాంధ్ర-అమడగూరు: జె.కే.పల్లి పంచాయతీ కందుకూరిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త రామచంద్ర ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ సి.ఇ.సి. సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి మృతి ని కుటుంబాన్ని పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయంగా పదివేల రూపాయలను అందించారు. మండలంలోని నిరుపేదలకు ఎప్పుడు, ఎక్కడ సమస్యలు ఉన్న వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో మండల జే.సి. యస్ .కన్వీనర్ జయప్ప, ఎంపిటిసి నాగరాజు, మండల మాజి కన్వీనర్ రాజా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మి నారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రంగా రెడ్డి, సిద్ధా రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

గురుగుంట్లలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-శింగనమల: తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గారంటీ కార్యక్రమం నిర్వహిం చారు ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ నారాచంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, మినీ మేనిఫెస్టో లోని బీ సీ రక్షణ చట్టం గురించి వివరించారు, ఈ వైసీపీ ప్రభుత్వం బీ సీ కార్పొరేషన్ లను ఎలా నిర్వీర్యం చేసి బీసీ వర్గాలకు అందవలసిన పథకాలను రద్దు చేసిన విషయాల న్నీ ప్రజలకు వివరించామన్నారు. చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించి, మినీ మేనిఫెస్టోలోని సూపర్-సిక్స్ పథకాలైన మహాశక్తి, యువగళం, అన్న దాత, ఇంటి ఇంటికీ మంచి నీటి కొళాయి, బీసీ రక్షణ చట్టం, పేదవారి ఆదాయాన్ని రెట్టింపు చేయడం గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జు, యూనిట్ ఇంచార్జిలు బూత్ కన్వీనర్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఎస్‌బిఎన్ కళాశాలలో హెచ్ఐవి నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో హెచ్ఐవి నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని రీడ్స్ నరేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ దేవకీ గారు న్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నరుగురు రసూల్ తెలుగు డిపార్ట్మెంట్ ఓబిరెడ్డి,రీడ్స్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది నరేష్ బాబు విజయ భాస్కర్ మాట్లాడుతూ... ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నియంత్రణ మండలి ప్రాజెక్టు వారి ఆదేశాలతో వివిధ కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా యూత్ యుగం ఈ అవగాహన కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని అన్ని వర్గాల వారు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. హెచ్ఐవి ఎలా సోకుతుంది తర్వాత ఎక్కడ మందులు తీసుకోవాలి ఎలా వాడాలి తెల్ల రక్త కణాలు సంఖ్యను ఎలా తెలుసుకోవాలి వైరల్ పరీక్ష ఎక్కడ చేసుకోవాలి అనే విషయాల పైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. హెచ్ఐవి లేని సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, రీడ్స్ సిబ్బంది భాస్కర్, శకుంతల శంషాబాద్, పెక్షవలి అనిలా, అలివేలు, అరుణ విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 23వ తేదీన జరిగే సత్యసాయి బాబా జయంతిని పురస్క రించుకొని వజ్రకరూరు కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు బుధవారం వ్యాసరచన చిత్ర లేఖన పోటీలు నిర్వహిం చినట్లు హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ నాయక్ తెలిపారు. సత్యసాయిబాబా జయంతి రోజు రోగులు గర్భి ణులు, వృద్ధులకు వికలాంగులకు దాదాపు 250మందికి, పండ్లు, బ్రెడ్, పాలు, పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తామన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో మెరిసిన యశోద పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూలుకు చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీలు టీ. వర్షిత, బి. నిహారిక లు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ అనూప్, డైరెక్టర్ పృథ్వీరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగిన ఏలూరులోని హ్యాండ్ బాల్ ఇంటర్ డిస్టిక్ కాంపిటీషన్లో ప్రతిభ కనబరచడం జరిగిందని, మూడవ స్థానమును కైవసం చేసుకున్నారని తెలిపారు. అనంతరం ఈ విద్యార్థినిలను డైరెక్టర్ ప్రిన్సిపాల్‌తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు, బోధ నేతల బృందం, పాఠశాల విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

విశాలాంధ్ర-పెనుకొండ: కురుబ వండ్లపల్లి గ్రామంలో బుధవారం మళ్లీ జగన్న ముఖ్యమంత్రి కావాలని ప్రజల ఆశీర్వాదం కావాలని స్థానిక సర్పంచ్ నాగమూర్తి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలకు అందించిన బోర్డును ఆవిష్కరించారు. 33 పథకాలకు రూ.12,92,97,478 లను నేరుగా లబ్ధిదారులకు అకౌంటులోకి సంక్షేమ పథకాలతో అందిం చామని, అందుకోసం మరలా జగనే ముఖ్యమంత్రి కావాలని తెలిపారు.